# ***Oxyzo Financial Service Limited***

# ***ప్రైవసీ పాలసీ***

## ***వెర్షన్ - 2.0***

*గమనిక - ఈ డాక్యుమెంట్‌ను Oxyzo Financial Services Limited రూపొందించింది. ఈ డాక్యుమెంట్‌ను దాని ఉద్దేశించిన ప్రయోజనాలకు అధికారం ఉన్న సిబ్బంది మాత్రమే ఉపయోగించాలి. ఈ డాక్యుమెంట్‌లోని ఏ భాగాన్ని అయినా Oxyzo Financial Services Limited తప్ప మరెవరూ పాక్షికంగా లేదా పూర్తిగా రీప్రొడ్యూస్ చేయకూడదు. ఈ డాక్యుమెంట్‌లోని కంటెంట్‌కు సంబంధించిన ఏవైనా సమస్యలను Oxyzo Financial Services Limited దృష్టికి తీసుకురావాలి.*

## సమీక్షించి & ఆమోదించిన అధికారి

| అథారిటీ | హోదా |
|---|---|
| రూపొందించినవారు | |
| సమీక్షించినవారు | |
| ఆమోదించినవారు | |

## వెర్షన్ హిస్టరీ

| *వెర్షన్* | *జారీ చేసిన తేదీ* | *సంక్షిప్త వివరణ* |
|---|---|---|
| *1.0* | *18-07-2023* | *ప్రైవసీ పాలసీ పేరుతో రూపొందింది మరియు దీన్ని ఆపరేషనల్ కమిటీ సమీక్షించింది* |
| *1.0* | *22-07-2023* | *బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ నోట్ చేసింది* |
| *2.0* | *3-10-2025* | *DPDPA 2023 ప్రకారం అప్‌డేట్ అయింది* |
| | | |
| | | |

*గమనిక - ఈ డాక్యుమెంట్‌ను Oxyzo Financial Services Limited రూపొందించింది. ఈ డాక్యుమెంట్‌ను దాని ఉద్దేశించిన ప్రయోజనాలకు అధికారం ఉన్న సిబ్బంది మాత్రమే ఉపయోగించాలి. ఈ డాక్యుమెంట్‌లోని ఏ భాగాన్ని అయినా Oxyzo Financial Services Limited తప్ప మరెవరూ పాక్షికంగా లేదా పూర్తిగా రీప్రొడ్యూస్ చేయకూడదు. ఈ డాక్యుమెంట్‌లోని కంటెంట్‌కు సంబంధించిన ఏవైనా సమస్యలను Oxyzo Financial Services Limited దృష్టికి తీసుకురావాలి.*

# విషయ పట్టిక


**1. పరిచయం ........ 04**
**2. మేము కలెక్ట్ చేసే వ్యక్తిగత డేటా ........ 04**
**3. మేము మీ వ్యక్తిగత డేటాను ఏ కారణాలకు మరియు ఎలా ఉపయోగిస్తాము ........ 06**
**4. మేము మీ వ్యక్తిగత డేటాను ఎలా వెల్లడిస్తాము/షేర్ చేస్తాము ........ 08**
**5. మేము మీ వ్యక్తిగత డేటాను ఎంతకాలం నిల్వ చేస్తాము ........ 09**
**6. మీ వ్యక్తిగత డేటాను మేము ఎలా రక్షించుకుంటాము ........ 09**
**7. మీ ప్రైవసీ హక్కులు మరియు ఎంపికలు ........ 09**
**8. అంతర్జాతీయ డేటా బదిలీలు ........ 10**
**9.** *పిల్లల ప్రైవసీ. ........ 11*
*10. ఈ ప్రైవసీ పాలసీకి మార్పులు ........ 11*
*11. మమ్మల్ని సంప్రదించండి ........ 11*



*గమనిక - ఈ డాక్యుమెంట్‌ను Oxyzo Financial Services Limited రూపొందించింది. ఈ డాక్యుమెంట్‌ను దాని ఉద్దేశించిన ప్రయోజనాలకు అధికారం ఉన్న సిబ్బంది మాత్రమే ఉపయోగించాలి. ఈ డాక్యుమెంట్‌లోని ఏ భాగాన్ని అయినా Oxyzo Financial Services Limited తప్ప మరెవరూ పాక్షికంగా లేదా పూర్తిగా రీప్రొడ్యూస్ చేయకూడదు. ఈ డాక్యుమెంట్‌లోని కంటెంట్‌కు సంబంధించిన ఏవైనా సమస్యలను Oxyzo Financial Services Limited దృష్టికి తీసుకురావాలి.*

## 1. పరిచయం

ఈ ప్రైవసీ పాలసీ (ఇకపై, "పాలసీ" అని పిలుస్తారు) Oxyzo Financial Services Limited, దాని అనుబంధ సంస్థలు మరియు ఉప సంస్థలు (ఇకపై, "కంపెనీ", "మేము", "మా" లేదా "మాకు" అని పరిగణిస్తారు) మీ గురించి సేకరించే, నిల్వ చేసే, ఉపయోగించే, బహిర్గతం చేసే మరియు ఇతరత్రా ప్రాసెస్ చేసే వ్యక్తిగత డేటాను (వ్యక్తిగత డేటా అని కూడా పిలుస్తారు) కవర్ చేస్తుంది, అలాగే కంపెనీ అటువంటి వ్యక్తిగత డేటాకు కంట్రోలర్‌గా వ్యవహరించినప్పుడు మీకు అందుబాటులో ఉన్న హక్కులను కూడా కవర్ చేస్తుంది.

మా ప్రోడక్ట్‌లు, ప్లాట్‌ఫారమ్ లేదా సర్వీస్‌లను ('సర్వీస్‌లు') మా కస్టమర్లకు అందించే సమయంలో, వారి ప్రయోజనం కోసం మాత్రమే కంపెనీ ప్రాసెసర్‌గా (సర్వీస్ ప్రొవైడర్ అని కూడా పిలుస్తారు) వ్యవహరిస్తూ, వ్యక్తిగత డేటాను ప్రాసెస్ చేసే చోట ఈ పాలసీ వర్తించదు. ఈ సందర్భంలో, కస్టమర్ సర్వీసుల్లోకి అప్‌లోడ్ చేసిన ఏదైనా వ్యక్తిగత డేటాను 'కస్టమర్ కంటెంట్'గా పరిగణిస్తారు మరియు ఒప్పందం మరియు డేటా ప్రాసెసింగ్ అనుబంధాల ('ఒప్పందం') ప్రకారం ప్రాసెస్ చేస్తారు.

https://www.oxyzo.in/ (ఇకపై, "వెబ్‌సైట్" అని పిలుస్తారు)తో సంబంధమున్న ఈ పాలసీకి లింక్‌ను పోస్ట్ చేసే మా నియంత్రణలో ఉన్న సైట్‌లు మరియు అప్లికేషన్‌ల ప్రోద్బలంతో ప్రాసెస్ చేయబడిన మీ వ్యక్తిగత డేటా గోప్యత మరియు సెక్యూరిటీని కాపాడటానికి మేము కట్టుబడి ఉన్నాము.

## 2. మేము సేకరించే వ్యక్తిగత డేటా

మీరు మా సర్వీస్‌లను లేదా ప్లాట్‌ఫారమ్‌ను ఉపయోగించినప్పుడు లేదా మాతో సంబంధాన్ని కొనసాగించే సమయంలో మాతో మాట్లాడినప్పుడు మేము మీ వ్యక్తిగత సమాచారాన్ని సేకరించవచ్చు. మీరు అభ్యర్థించిన సర్వీస్‌లను అందించడానికి మరియు మా ప్లాట్‌ఫారమ్‌ను నిరంతరం మెరుగుపరచడానికి సంబంధించిన మరియు ఖచ్చితంగా అవసరమైన వ్యక్తిగత సమాచారాన్ని మేము సేకరిస్తాము.

మా సర్వీస్‌లను అందించడానికి, యూజర్ ఎక్స్‌పీరియెన్స్‌ను మెరుగుపరచడానికి మరియు చట్టపరమైన బాధ్యతలను పాటించడానికి అవసరమైన వ్యక్తిగత డేటాను మేము సేకరిస్తాము. డేటా రకాలు:

| క్రమ.సంఖ్య. | వ్యక్తిగత డేటా లక్షణాలు | ప్రాసెసింగ్ ఉద్దేశం |
|---|---|---|
| 1. | పూర్తి పేరు | ఐడెంటిఫికేషన్ మరియు మా సర్వీస్‌లను అందించడానికి యూజర్ పేరును సేకరిస్తాము. |
| 2. | ఫోన్ నంబర్ | అకౌంట్‌ను క్రియేట్ చేయడానికి మరియు ప్రత్యేకమైన ఐడిని ఎస్టాబ్లిష్ చేయడానికి యూజర్ ఫోన్ నంబర్ సేకరించబడుతుంది. ఇది యూజర్‌తో కమ్యూనికేషన్‌లను నిర్వహించడానికి మరియు ప్రమోషనల్ కమ్యూనికేషన్‌లను పంపడానికి కూడా ఉపయోగించబడుతుంది. |
| 3. | ఇమెయిల్ అడ్రస్ | యూజర్‌తో సెకండరీ కమ్యూనికేషన్ ఛానెల్‌ను సెటప్ చేయడానికి మరియు ప్రమోషనల్ కమ్యూనికేషన్‌ను పంపడానికి ఇమెయిల్ అడ్రస్ ఉపయోగించబడుతుంది. |
| 4. | లింగం (జెండర్) | యూజర్‌కు కస్టమైజ్ చేసిన సర్వీస్‌లు మరియు ఆఫర్‌లను అందించడానికి యూజర్ లింగాన్ని (జెండర్‌ను) సేకరిస్తారు. |
| 5. | కరస్పాండెన్స్ అడ్రస్ | కమ్యూనికేషన్‌లను పంపడానికి మరియు రెగ్యులేటరీ సమ్మతి కోసం అడ్రస్ ప్రూఫ్‌గా కరస్పాండెన్స్ అడ్రస్‌ను సేకరిస్తారు. |

గమనిక - ఈ డాక్యుమెంట్‌ను Oxyzo Financial Services Limited రూపొందించింది. ఈ డాక్యుమెంట్‌ను దాని ఉద్దేశించిన ప్రయోజనాలకు అధికారం ఉన్న సిబ్బంది మాత్రమే ఉపయోగించాలి. ఈ డాక్యుమెంట్‌లోని ఏ భాగాన్ని అయినా Oxyzo Financial Services Limited తప్ప మరెవరూ పాక్షికంగా లేదా పూర్తిగా రీప్రొడ్యూస్ చేయకూడదు. ఈ డాక్యుమెంట్‌లోని కంటెంట్‌కు సంబంధించిన ఏవైనా సమస్యలను Oxyzo Financial Services Limited దృష్టికి తీసుకురావాలి.

| | | |
|---|---|---|
| 6. | జియో లొకేషన్ | మీరు ఉంటున్న ప్రాంతానికి తగిన ఆఫర్‌లను అందించడానికి మరియు మా సర్వీస్‌లను మెరుగుపరచడానికి యూజర్ లొకేషన్‌ను సేకరిస్తారు. |
| 7. | పుట్టిన తేదీ | లోన్, పర్సనలైజ్ చేసిన ఆఫర్లకు అర్హతను నిర్ధారించడానికి పుట్టిన తేదీని సేకరిస్తారు. |
| 8. | PAN కార్డ్ | KYC సమ్మతి అవసరం కోసం మరియు యూజర్ ఐడెంటిటీని వెరిఫై చయడానికి పాన్ కార్డ్‌ను కలెక్ట్ చేస్తారు. |
| 9. | ఆధార్ కార్డ్/నంబర్ | KYC సమ్మతి అవసరం కోసం మరియు యూజర్ గుర్తింపును వెరిఫై చేయడానికి ఆధార్ కార్డ్‌ను కలెక్ట్ చేస్తారు. |
| 10. | ఓటరు ఐడి కార్డ్ | KYC సమ్మతి కోసం మరియు యూజర్ గుర్తింపును వెరిఫై చేయడానికి ఓటరు ఐడి కార్డ్‌ను సహాయక డాక్యుమెంట్‌గా కలెక్ట్ చేస్తారు. |
| 11. | డ్రైవింగ్ లైసెన్స్ | KYC సమ్మతి కోసం మరియు యూజర్ గుర్తింపును వెరిఫై చేయడానికి డ్రైవింగ్ లైసెన్స్‌ను సహాయక డాక్యుమెంట్‌గా కలెక్ట్ చేస్తారు. |
| 12. | ఆదాయ వివరాలు | లోన్ పొందడానికి యూజర్‌కు ఉన్న అర్హతను యాక్సెస్ చేయడానికి యూజర్ ఆర్థిక సామర్థ్యాన్ని చెక్ చేసేందుకు ఆదాయ వివరాలను సేకరిస్తారు. |
| 13. | వ్యాపార వివరాలు | లోన్ పొందడానికి యూజర్‌కు ఉన్న అర్హతను యాక్సెస్ చేయడానికి సంస్థ ఆర్థిక సామర్థ్యాన్ని చెక్ చేసేందుకు వ్యాపార వివరాలను సేకరిస్తారు. |
| 14. | బ్యాంక్ వివరాలు | లోన్ పొందడానికి యూజర్‌కు ఉన్న అర్హతను యాక్సెస్ చేయడానికి సంస్థ ఆర్థిక సామర్థ్యాన్ని చెక్ చేసేందుకు వ్యాపార వివరాలను సేకరిస్తారు. |
| 15. | OTPలు | నియంత్రణ సంస్థ ఆదేశాలకు అనుగుణంగా ఉండేందుకు సిమ్ బైండింగ్ మరియు ఆధార్ వెరిఫికేషన్ కోసం వీటిని అడుగుతారు |
| 16. | పబ్లిక్ సోర్స్‌ల్లో అందుబాటులో ఉన్న డేటా | రిస్క్ అనాలసిస్ కోసం పబ్లిక్ సోర్స్‌లు, క్రెడిట్ రెఫరెన్స్ ఏజెన్సీలు లేదా సర్వీస్ ప్రొవైడర్ల నుండి (ఉదా., క్రెడిట్ హిస్టరీ, క్రిమినల్ రికార్డ్స్ మొదలైనవి) పొందే సమాచారం. |
| 17. | నియంత్రణ సంస్థ అధికారుల ఆదేశాల మేరకు మరియు ఏదైనా ఇతర డాక్యుమెంట్‌ను ఇవ్వాలి | ఏదైనా వర్తించే నియంత్రణ సంస్థ ఆదేశాలకు అనుగుణంగా సమ్మతిని తెలిపేందుకు అవసరమైన మేరకు అదనపు డాక్యుమెంట్లను సేకరించవచ్చు. |
| 18. | పరికర సమాచారం | సర్వీస్ ఎక్స్‌పీరియెన్స్‌ను మెరుగుపరచడానికి IP అడ్రస్, డివైస్ ఐడెంటిఫైయర్, బ్రౌజర్ రకం, ఆపరేటింగ్ సిస్టమ్ మరియు ప్లగ్-ఇన్‌లను సేకరిస్తారు. |

గమనిక - ఈ డాక్యుమెంట్‌ను Oxyzo Financial Services Limited రూపొందించింది. ఈ డాక్యుమెంట్‌ను దాని ఉద్దేశించిన ప్రయోజనాలకు అధికారం ఉన్న సిబ్బంది మాత్రమే ఉపయోగించాలి. ఈ డాక్యుమెంట్‌లోని ఏ భాగాన్ని అయినా Oxyzo Financial Services Limited తప్ప మరెవరూ పాక్షికంగా లేదా పూర్తిగా రీప్రొడ్యూస్ చేయకూడదు. ఈ డాక్యుమెంట్‌లోని కంటెంట్‌కు సంబంధించిన ఏదైనా సమస్యలను Oxyzo Financial Services Limited దృష్టికి తీసుకురావాలి.

| | | |
|---|---|---|
| *19.* | *కుక్కీలు మరియు ట్రాకింగ్ డేటా* | *కంటెంట్‌ను అనలైజ్ చేయడానికి మరియు పర్సనలైజ్ చేసిన కుక్కీలు, వెబ్ బీకాన్‌లు, పిక్సెల్‌లు మరియు ట్యాగ్‌ల రూపంలో సేకరించబడుతుంది.* |
| *20.* | *ఇతర సమాచారం* | *మా సర్వీస్‌లను మెరుగుపరచడానికి మీరు మాకు అందించగల ఏదైనా ఇతర సమాచారం.* |

## 3. మేము మీ వ్యక్తిగత డేటాను ఏ కారణాలకు, ఎలా ఉపయోగిస్తాము

*వర్తించే డేటా ప్రొటెక్షన్ చట్టాల ప్రకారం అనుమతించబడిన ఒకటి లేదా అంతకంటే ఎక్కువ చట్టపరమైన ఆధారాలపై ఆధారపడి, మేము మీ వ్యక్తిగత డేటాను కింది ప్రయోజనాల కోసం ఉపయోగించవచ్చు:*

| **ప్రయోజనం/ఉద్దేశం** | **చట్టపరమైన ఆధారం** |
|---|---|
| **1. సర్వీస్ డెలివరీ** | |
| • మీరు అభ్యర్థించే సర్వీస్‌లను అందించడానికి.<br>• సందేహాలు, ప్రోడక్ట్ లేదా సర్వీస్ అభ్యర్థనలను నిశితంగా పరిశీలించి, ప్రాసెస్ చేయడానికి.<br>• సబ్‌స్క్రిప్షన్ ఆధారిత సర్వీస్‌లు, అప్‌డేట్లు మరియు సంబంధిత కమ్యూనికేషన్‌లను అందించడానికి.<br>• మా సర్వీస్ డెలివరీలో భాగంగా ఆర్డర్లు, పేమెంట్లు మరియు లావాదేవీలను ప్రాసెస్ చేయడానికి. | సర్వీస్ బాధ్యతలను నెరవేర్చేందుకు ఒప్పందం పనితీరు (ఉదా. సర్వీస్ ఒప్పందం)/ మీ సమ్మతి/ మా చట్టబద్ధమైన ప్రయోజనాలు. |
| **2. యాక్సెస్ మరియు అడ్మినిస్ట్రేషన్** | |
| • వర్తించే మేరకు, మార్కెటింగ్ మెటీరియల్స్, అంతర్గత వ్యవస్థలు, లేదా నెట్‌వర్క్ సర్వీస్‌లకు యాక్సెస్ ఇవ్వడానికి.<br>• క్లయింట్ కమ్యూనికేషన్స్, సర్వీస్ డెలివరీ, బిల్లింగ్ మరియు సాధారణ అడ్మినిస్ట్రేషన్ టాస్క్‌లను నిర్వహించడానికి.<br>• యూజర్లను అథెంటికేట్ చేయడానికి మరియు వివిధ సర్వీస్‌లు మరియు వనరులకు యాక్సెస్ నియంత్రణను నిర్వహించడానికి | సర్వీస్ యాక్సెస్‌ను మరియు సమర్థవంతమైన కార్యకలాపాలను నిర్వహించడంలో మా చట్టబద్ధమైన ప్రయోజనాలు. |
| **3. మార్కెటింగ్ మరియు వ్యాపార అభివృద్ధి** | |
| • బ్రాండ్‌పై అవగాహన పెంచడానికి మార్కెటింగ్ ప్రచారాలు, ప్రమోషన్లు మరియు ప్రత్యేక ఆఫర్లను చేరవేయడానికి.<br>• మీ ఆసక్తులు లేదా ఎంగేజ్‌మెంట్ హిస్టరీ ఆధారంగా మార్కెటింగ్ కంటెంట్‌ను పర్సనలైజ్ చేయడానికి.<br>• మా ప్రోడక్ట్‌లు, సర్వీస్‌లు మరియు కస్టమర్ సంబంధాలను మెరుగుపరచడం కోసం యూజర్ ప్రవర్తన మరియు ఫీడ్‌బ్యాక్‌ను అనలైజ్ చేయడానికి.<br>• మీరు పేర్కొన్న ప్రాధాన్యతలు మరియు వర్తించే నిబంధనలకు అనుగుణంగా కమ్యూనికేషన్లను మీకు పంపడానికి. | మా వ్యాపారాన్ని ప్రమోట్ చేయడంలో మరియు అభివృద్ధి చేయడంలో మీ సమ్మతి (ఉదా., మార్కెటింగ్ కమ్యూనికేషన్‌లు లేదా ఈవెంట్‌ల కోసం సైన్ అప్ చేస్తున్నప్పుడు)/ మా చట్టబద్ధమైన ప్రయోజనాలు (ఉదా., డెమో లేదా కొనుగోలు తర్వాత సంబంధిత సర్వీస్‌లకు సంబంధించి మిమ్మల్ని సంప్రదించడం). |

*గమనిక - ఈ డాక్యుమెంట్‌ను Oxyzo Financial Services Limited రూపొందించింది. ఈ డాక్యుమెంట్‌ను దాని ఉద్దేశించిన ప్రయోజనాలకు అధికారం ఉన్న సిబ్బంది మాత్రమే ఉపయోగించాలి. ఈ డాక్యుమెంట్‌లోని ఏ భాగాన్ని అయినా Oxyzo Financial Services Limited తప్ప మరెవరూ పాక్షికంగా లేదా పూర్తిగా రీప్రొడ్యూస్ చేయకూడదు. ఈ డాక్యుమెంట్‌లోని కంటెంట్‌కు సంబంధించిన ఏవైనా సమస్యలను Oxyzo Financial Services Limited దృష్టికి తీసుకురావాలి.*

| | |
|---|---|
| • సర్వీస్‌లు, ప్రోడక్ట్‌లు మరియు కమ్యూనికేషన్లకు సంబంధించిన ఒప్పంద బాధ్యతలు లేదా ఒప్పందాలను నెరవేర్చడానికి.<br>• భాగస్వాములు, అనుబంధ సంస్థలు మరియు విక్రేతలతో వ్యాపార సంబంధాలను ఏర్పరచుకోవడానికి మరియు నిర్వహించడానికి. | |
| **4. చట్టపరమైన సమ్మతి** | |
| • వర్తించే డేటా ప్రొటెక్షన్ చట్టాలు, నిబంధనలు మరియు చట్టపరమైన బాధ్యతలను పాటించడానికి.<br>• కంపెనీ, మా కస్టమర్లు లేదా ప్రజల భద్రత, హక్కులు, ఆస్తి మరియు సంరక్షణను కాపాడటానికి,<br>• మోసాన్ని నిరోధించడానికి మరియు మా వ్యవస్థల భద్రతను నిర్ధారించడానికి.<br>• వివాదాలను పరిష్కరించడానికి, ఒప్పందాలను అమలు చేయడానికి మరియు చట్టపరమైన వాదనల నుండి రక్షించడానికి. | చట్టపరమైన రక్షణ మరియు రిస్క్ నిర్వహణలో చట్టపరమైన బాధ్యతలు/ మా చట్టబద్ధమైన ప్రయోజనాలు. |
| **5. వ్యాపార కార్యకలాపాలు** | |
| • అంతర్గత పరిపాలన, కార్యాచరణ మరియు ఆడిట్ ప్రయోజనాల కోసం,<br>• ఆర్థిక నివేదికలు, ట్యాక్స్ ఫైలింగ్ మరియు కాంప్లియెన్స్ చెక్‌లు వంటి కార్పొరేట్ గవర్నెన్స్ విధులను నిర్వహించడానికి.<br>• లావాదేవీలో భాగంగా వ్యక్తిగత డేటాను బదిలీ చేసేందుకు అవకాశమున్న వ్యాపార బదిలీలు, విలీనాలు, సముపార్జనలు లేదా జాయింట్ వెంచర్‌లను సులభతరం చేయడానికి. | సమర్థవంతమైన కార్పొరేట్ నిర్వహణ/చట్టపరమైన బాధ్యతలలో మా చట్టబద్ధమైన ప్రయోజనాలు. |
| **6. కస్టమర్ సహాయ విభాగం మరియు సర్వీస్ మెరుగుదల** | |
| • టెక్నికల్ మరియు కస్టమర్ సహాయ విభాగాన్ని అందించడానికి.<br>• విచారణలకు ప్రతిస్పందించడానికి, సమస్యలను పరిష్కరించడానికి లేదా ఫిర్యాదులను నిర్వహించడానికి.<br>• మా ప్రోడక్ట్‌లు మరియు సర్వీస్‌లను మెరుగుపరచడానికి ఫీడ్‌బ్యాక్‌ను సేకరించడానికి. | మీ సమ్మతి (ఉదా., స్వచ్ఛందంగా ఫీడ్‌బ్యాక్‌ను అందించేందుకు)/ ప్రతిస్పందించే మరియు సమర్థవంతమైన కస్టమర్ సర్వీస్‌ను అందించడంలో మా చట్టబద్ధమైన ప్రయోజనాలు. |
| **7. సెక్యూరిటీ మరియు మోసం నివారణ** | |
| • అనధికార యాక్సెస్ లేదా హానికరమైన బెదిరింపుల నుండి మా వ్యవస్థలు, మౌలిక సదుపాయాలు మరియు డేటాను రక్షించడానికి.<br>• మోసపూరిత కార్యకలాపాలు, ఐడెంటిటీ దొంగతనం లేదా డేటా ఉల్లంఘనలను పర్యవేక్షించడానికి మరియు గుర్తించడానికి.<br>• లావాదేవీలు మరియు కమ్యూనికేషన్ల సమగ్రతను నిర్ధారించడానికి. | సమాచార భద్రత మరియు వ్యవస్థ సమగ్రత/చట్టపరమైన బాధ్యతలను నిర్ధారించడంలో మా చట్టబద్ధమైన ప్రయోజనాలు. |

*గమనిక - ఈ డాక్యుమెంట్‌ను Oxyzo Financial Services Limited రూపొందించింది. ఈ డాక్యుమెంట్‌ను దాని ఉద్దేశించిన ప్రయోజనాలకు అధికారం ఉన్న సిబ్బంది మాత్రమే ఉపయోగించాలి. ఈ డాక్యుమెంట్‌లోని ఏ భాగాన్ని అయినా Oxyzo Financial Services Limited తప్ప మరెవరూ పాక్షికంగా లేదా పూర్తిగా రీప్రొడ్యూస్ చేయకూడదు. ఈ డాక్యుమెంట్‌లోని కంటెంట్‌కు సంబంధించిన ఏవైనా సమస్యలను Oxyzo Financial Services Limited దృష్టికి తీసుకురావాలి.*

| 8. పరిశోధన మరియు అభివృద్ధి | |
|---|---|
| • ట్రెండ్‌లు మరియు కస్టమర్ ప్రాధాన్యతలను అర్థం చేసుకోవడానికి మార్కెట్ పరిశోధన, కస్టమర్ సర్వేలు మరియు అనాలసిస్‌లను నిర్వహించడం.<br>• మా ప్రోడక్ట్‌లు మరియు సర్వీస్‌ల నాణ్యత, ఫంక్షనాలిటీ మరియు ఫీచర్లను ఆవిష్కరించడానికి మరియు మెరుగుపరచడానికి. | మీ సమ్మతి (ఉదా., కుక్కీ ప్రాధాన్యతల ద్వారా, సర్వే లేదా యూజర్ పరిశోధనలో పాల్గొనడం)/సర్వీస్ ఆప్టిమైజేషన్ మరియు ప్రోడక్ట్ అభివృద్ధిలో మా చట్టబద్ధమైన ప్రయోజనాలు. |

## *4. మేము మీ వ్యక్తిగత డేటాను ఎలా వెల్లడిస్తాము/తెలుపుతాము*

*మేము మీ వ్యక్తిగత డేటాను కాలానుగుణంగా మరియు ఖచ్చితంగా అవసరమైన చోట మాత్రమే థర్డ్ పార్టీలకు తెలుపుతాము. డేటా షేరింగ్‌కు వర్తించే అన్ని డేటా ప్రొటెక్షన్ చట్టాలకు అనుగుణంగా మరియు తగిన భద్రతా చర్యలతో నిర్వహించబడుతుంది. మరిన్ని వివరాల కోసం దయచేసి కింది పట్టికను చూడండి:*

| గ్రహీతల కేటగిరీలు | షేర్ చేయడానికి కారణం |
|---|---|
| కంపెనీ గ్రూప్ కంపెనీలు | కంపెనీ గ్రూప్ సంస్థలలో అంతర్గత కార్యకలాపాలు, వ్యాపార కొనసాగింపు మరియు చట్టబద్ధమైన వ్యాపార ప్రయోజనాలకు సహాయంగా ఉండటానికి. |
| సర్వీస్ ప్రొవైడర్లు మరియు విక్రేతలు | మా సర్వీస్‌లు మరియు వ్యాపార కార్యకలాపాల డెలివరీని ఎనేబుల్ చేయడానికి, కింది వాటిని అందిస్తున్నాము, అయితే వీటికే ఇది పరిమితం కాదు:<br>• కస్టమర్ సహాయ విభాగం<br>• మౌలిక సదుపాయాల నిర్వహణ<br>• IT మరియు సెక్యూరిటీ సర్వీస్‌లు |
| మార్కెటింగ్ మరియు కమ్యూనికేషన్ పార్ట్‌నర్లు | కఠినమైన ఒప్పంద బాధ్యతలు మరియు గోప్యత కింద, సంబంధిత అప్‌డేట్‌లు, ఆఫర్లు మరియు సర్వీస్ సంబంధిత మెసేజ్‌ల కమ్యూనికేషన్‌ను సులభతరం చేయడానికి. |
| చట్టం అమలు మరియు నియంత్రణా సంస్థ అధికారులు | చట్టపరమైన బాధ్యతలను పాటించడం లేదా చట్టబద్ధమైన అభ్యర్థనలకు (ఉదా., సబ్‌పోనాలు (కోర్టు హాజరుకు సమన్లు), దర్యాప్తులు) ప్రతిస్పందించడం మరియు అవసరమైన చోట కింది వాటిని కూడా చేస్తాము:<br>• వ్యక్తులు లేదా కంపెనీ మేధో సంపత్తితో సహా భద్రత, హక్కులు లేదా ఆస్తిని రక్షించడానికి<br>• జాతీయ భద్రత లేదా చట్టం అమలు (లా ఎన్‌ఫోర్స్‌మెంట్) ప్రయత్నాలకు సహాయం అందించడానికి<br>• మోసం లేదా ఇతర చట్టవిరుద్ధ కార్యకలాపాలను నిరోధించడానికి. |
| విలీనాలు, సముపార్జనలు లేదా వ్యాపార బదిలీలు | వ్యాపార ఆస్తుల (బిజినెస్ అసెట్లు) విలీనం, సముపార్జన, రీస్ట్రక్చరింగ్ లేదా అమ్మకం జరిగినప్పుడు, గోప్యత మరియు దానికి సమానమైన డేటా ప్రొటెక్షన్ ప్రమాణాలకు లోబడి వ్యక్తిగత డేటాను సంబంధిత పార్టీలతో పంచుకోవచ్చు. |

*గమనిక - ఈ డాక్యుమెంట్‌ను Oxyzo Financial Services Limited రూపొందించింది. ఈ డాక్యుమెంట్‌ను దాని ఉద్దేశించిన ప్రయోజనాలకు అధికారం ఉన్న సిబ్బంది మాత్రమే ఉపయోగించాలి. ఈ డాక్యుమెంట్‌లోని ఏ భాగాన్ని అయినా Oxyzo Financial Services Limited తప్ప మరెవరూ పాక్షికంగా లేదా పూర్తిగా రీప్రొడ్యూస్ చేయకూడదు. ఈ డాక్యుమెంట్‌లోని కంటెంట్‌కు సంబంధించిన ఏవైనా సమస్యలను Oxyzo Financial Services Limited దృష్టికి తీసుకురావాలి.*

## 5. మీ వ్యక్తిగత డేటాను మేము ఎంతకాలం నిల్వ చేస్తాము

*వ్యక్తిగత డేటా కేటగిరీ మరియు మాతో మీకున్న సంబంధం స్వభావాన్ని బట్టి మేము మీ వ్యక్తిగత డేటాను వేర్వేరు కాల వ్యవధుల పాటు నిల్వ చేయవచ్చు. మీ వ్యక్తిగత డేటాను ఏ ప్రయోజనం(లు) కోసం సేకరించామో, దానికి అవసరమైన కనీస కాలవ్యవధి వరకు ఆ డేటాను ఉంచుకోవడమే మా లక్ష్యం. మీ వ్యక్తిగత డేటాను మేము ఎంతకాలం ఉంచుకుంటామో నిర్ణయించేటప్పుడు మేము కింది ప్రమాణాలను పరిశీలిస్తాము:*

- *వ్యక్తిగత డేటా కేటగిరీ*
- *ప్రాసెసింగ్ ఉద్దేశం*
- *చట్టపరమైన మరియు ఒప్పంద బాధ్యతలకు అనుగుణంగా ఉండటం*
- *మోసం నివారణ, ప్రోడక్ట్ మెరుగుదల, చట్టపరమైన వాదనలను ఎస్టాబ్లిష్ చేయడం లేదా సమర్థించడం లేదా మా చట్టపరమైన హక్కులను ఎగ్జిక్యూట్ చేయడం వంటి చట్టబద్ధమైన మరియు ముఖ్యమైన వ్యాపార ప్రయోజనాలు.*

*డిఫాల్ట్ రిటెన్షన్ పీరియడ్ (డిఫాల్ట్‌గా వర్తించే నిలుపుదల కాలవ్యవధి) అనేది ఇతరత్రా కారణాల వల్ల తప్పనిసరి కాకపోతే (ఉదా., పన్ను రికార్డుల కోసం 10 సంవత్సరాలు) తప్ప, మిగతా సందర్భాల్లో చివరి ప్రాసెసింగ్ తేదీ నుండి ఆరు సంవత్సరాలు ఉంటుంది..*

## 6. మీ వ్యక్తిగత డేటాను మేము ఎలా పరిరక్షిస్తాము

*మేము ప్రాసెస్ చేసి నిల్వ చేసే ఏదైనా వ్యక్తిగత డేటాను నష్టం, దుర్వినియోగం మరియు అనధికార యాక్సెస్, బహిర్గతం, మార్పు మరియు విధ్వంసం నుండి రక్షించడానికి మేము తగిన టెక్నికల్, సంస్థాగత మరియు అడ్మినిస్ట్రేటివ్ సెక్యూరిటీ చర్యలను ఉపయోగిస్తాము. మా సిస్టమ్‌లలో అనధికార యాక్సెస్ మరియు వ్యక్తిగత డేటాను అనవసరంగా నిలుపుకోకుండా కాపాడుకోవడానికి బలమైన ఫైర్‌వాల్‌లు, ఎన్‌క్రిప్షన్, యాక్సెస్ నియంత్రణ, డేటాబేస్‌కు పరిమితులు మరియు నిలుపుదల పాలసీలతో సహా వివిధ రక్షణలను మేము ఏర్పాటు చేశాము. అదనంగా, మా కంప్యూటర్ సిస్టమ్‌లలో నిల్వ చేయబడిన వ్యక్తిగత డేటాను ఫిజికల్ సెక్యూరిటీ చర్యల ద్వారా భద్రపరుస్తాము. మా అన్ని సర్టిఫికేషన్లు మరియు భద్రతా నివేదికల అప్‌డేట్ చేసిన జాబితా కోసం, దయచేసి మా_______ను చెక్ చేయండి*

*అయితే, కంపెనీతో సహా, ఏ కంపెనీ లేదా సర్వీస్ కూడా పూర్తి భద్రతకు హామీ ఇవ్వదు. అనధికార ఎంట్రీ లేదా వినియోగం, హార్డ్‌వేర్ లేదా సాఫ్ట్‌వేర్ వైఫల్యం మరియు ఇతర అంశాల వల్ల ఎప్పుడైనా మీ వ్యక్తిగత డేటా సెక్యూరిటీ రాజీ పడవచ్చు.*

## 7. మీ ప్రైవసీ హక్కులు మరియు ఎంపికలు

*మీ లొకేషన్ మరియు వర్తించే డేటా ప్రొటెక్షన్ చట్టాలను బట్టి మీ వ్యక్తిగత డేటాకు సంబంధించిన కొన్ని హక్కులు మీకు ఉండవచ్చు. ఈ హక్కులు ఏవైనా మినహాయింపులు లేదా పరిమితులకు లోబడతాయి, అలానే వాటిలో కిందవి ఉండవచ్చు:*

| హక్కులు | వివరణ |
|---|---|
| **తెలుసుకునే హక్కు** | మీ వ్యక్తిగత డేటాను ఏ ప్రయోజనం కోసం కలెక్ట్ చేశారో తెలుసుకునే హక్కు. |
| **యాక్సెస్ హక్కు** | మీ వ్యక్తిగత డేటా కాపీని అభ్యర్థించే హక్కు. |
| **సవరణ హక్కు** | మీ వ్యక్తిగత డేటాను సరిదిద్దే, తప్పులేకుండా చేసే లేదా అప్‌డేట్ చేసే హక్కు. |
| **తొలగించే హక్కు** | మీ తొలగించిన వ్యక్తిగత డేటాను, మీ వ్యక్తిగత డేటాను విక్రయించిన, షేర్ చేసిన లేదా వెల్లడించిన థర్డ్ పార్టీల నుండి పొందిన డేటా సహా, దాన్ని దాచుకునే హక్కు. |
| **ప్రాసెసింగ్‌ను పరిమితం చేసే హక్కు** | మీ వ్యక్తిగత డేటా ప్రాసెసింగ్‌ను పరిమితం చేసే హక్కు. |
| **అభ్యంతరం చెప్పే హక్కు** | మీ వ్యక్తిగత డేటాను ప్రాసెస్ చేయడంపై అభ్యంతరం చెప్పే హక్కు. |

*గమనిక - ఈ డాక్యుమెంట్‌ను Oxyzo Financial Services Limited రూపొందించింది. ఈ డాక్యుమెంట్‌ను దాని ఉద్దేశించిన ప్రయోజనాలకు అధికారం ఉన్న సిబ్బంది మాత్రమే ఉపయోగించాలి. ఈ డాక్యుమెంట్‌లోని ఏ భాగాన్ని అయినా Oxyzo Financial Services Limited తప్ప మరెవరూ పాక్షికంగా లేదా పూర్తిగా రీప్రొడ్యూస్ చేయకూడదు. ఈ డాక్యుమెంట్‌లోని కంటెంట్‌కు సంబంధించిన ఏవైనా సమస్యలను Oxyzo Financial Services Limited దృష్టికి తీసుకురావాలి.*

| | |
|---|---|
| **ఆటోమేటెడ్ డెసిషన్-మేకింగ్ మరియు ప్రొఫైలింగ్‌ను వ్యతిరేకించే హక్కు** | ఏదైనా ఆటోమేటెడ్ నిర్ణయం తీసుకోవడం మరియు ప్రొఫైలింగ్‌కు లోబడి ఉండకూడదనే హక్కు. |
| **డేటా పోర్టబిలిటీ హక్కు** | నిర్మాణాత్మకంగా, సాధారణంగా ఉపయోగించే మరియు మెషిన్-రీడబుల్ ఫార్మాట్‌లో మీ వ్యక్తిగత డేటాను పొందే హక్కు. |
| **సమ్మతిని విత్‌డ్రా చేసుకునే హక్కు** | ఏ సమయంలోనైనా సమ్మతిని విత్‌డ్రా చేసుకునే హక్కు (విస్తరణ ప్రాసెసింగ్‌కు సమ్మతిపై ఆధారపడి ఉంటుంది). విత్‌డ్రా అనేది దాని విత్‌డ్రాకు ముందు సమ్మతి ఆధారంగా ప్రాసెసింగ్ చట్టబద్ధతను ప్రభావితం చేయదు. |
| **నిలిపివేసే లేదా బయటపడే హక్కు** | మీ వ్యక్తిగత డేటాను 'అమ్మకం' లేదా 'షేరింగ్' నుండి నిలిపివేసే హక్కు. |
| **వివక్షను వ్యతిరేకించే హక్కు** | మీ హక్కులను వినియోగించుకోవడంలో వివక్ష చూపకూడదనే హక్కు. |
| **ఫిర్యాదును నమోదు చేసే హక్కు** | మీ ప్రైవసీ హక్కుల ఉల్లంఘన జరిగిందనే అనుమానం వచ్చినా లేదా వాస్తవంగా ఉల్లంఘన జరిగినా, మీరు సంబంధిత డేటా ప్రొటెక్షన్ అధికారానికి ఫిర్యాదు చేసే హక్కు. |

***మీకు అందుబాటులో ఉన్న ఏవైనా ప్రైవసీ హక్కులను వినియోగించుకోవడానికి, మీరు లేదా మీ అధీకృత ఏజెంట్ ఈ డేటా ప్రిన్సిపల్ రైట్ ఫారమ్‌ను పూరించవచ్చు.***

*మీ తరపున వ్యవహరించడానికి ఏజెంట్‌కు ఇచ్చిన అనుమతిని మేము రాతపూర్వకంగా, సంతకం చేసి ఇవ్వమని అడుగుతాము. మీ గోప్యతా హక్కుల అభ్యర్థనను మేము సమీక్షిస్తాము మరియు వర్తించే డేటా ప్రొటెక్షన్ చట్టాలకు అనుగుణంగా, మీ ఐడెంటిటీ మరియు మీ ఏజెంట్‌కు ఆథరైజేషన్‌ను ఇచ్చిన తర్వాత, వీలైనంత త్వరగా మీకు స్పందన తెలియజేస్తాము.*

*మీ అభ్యర్థనను మేము నెరవేర్చలేకపోతే, మా నిర్ణయానికి గల కారణాలను మేము మీకు తెలియజేస్తాము. సంబంధిత డేటా ప్రొటెక్షన్ అధికారికి ఫిర్యాదు చేసే హక్కు కూడా మీకు ఉంది.*

***మార్కెటింగ్ ప్రాధాన్యతలు***

*ఆ ఇమెయిల్‌లలోని సూచనలను అనుసరించి, మీరు మా నుండి ప్రమోషనల్ ఇమెయిల్‌లను పొందకుండా నిలిపివేయవచ్చు. మీరు నిలిపివేస్తే, మీకు సర్వీస్‌లకు సంబంధించిన మరియు ఇతర నాన్-మార్కెటింగ్ ఇమెయిల్‌లు వస్తూనే ఉండవచ్చు.*

## *8. డేటా లోకలైజేషన్ (డేటాను దేశం లోపలే ఉంచడం)*

*రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మాస్టర్ డైరెక్షన్స్ మరియు వర్తించే నియంత్రణ సంస్థ అవసరాలకు అనుగుణంగా కఠినమైన డేటా లోకలైజేషన్‌ను పాలసీ అనుసరించబడుతుంది. నియంత్రిత కస్టమర్ డేటా, ఆర్థిక సమాచారం మరియు పేమెంట్ సంబంధిత డేటా భారతదేశంలో ఉన్న డేటా సెంటర్లలో మాత్రమే నిల్వ, ప్రాసెస్ చేయబడతాయి మరియు నిర్వహించబడతాయి.*

*భారతీయ చట్టం ద్వారా స్పష్టంగా తప్పనిసరి చేసిన లేదా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రత్యేకంగా ఆమోదించబడిన సందర్భాలలో తప్ప, అటువంటి డేటాను సరిహద్దు దాటించి పంపించేందుకు ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించకూడదు. ఇటువంటి అరుదైన సందర్భాలలో, బదిలీ అనేది రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లేదా ఇతర సమర్థాధికారుల నియంత్రణకు లేదా పర్యవేక్షణకు ఉన్న యాక్సెస్‌పై పరిమితులు విధించకుండా కంపెనీ చూసుకోవాలి.*

*గమనిక - ఈ డాక్యుమెంట్‌ను Oxyzo Financial Services Limited రూపొందించింది. ఈ డాక్యుమెంట్‌ను దాని ఉద్దేశించిన ప్రయోజనాలకు అధికారం ఉన్న సిబ్బంది మాత్రమే ఉపయోగించాలి. ఈ డాక్యుమెంట్‌లోని ఏ భాగాన్ని అయినా Oxyzo Financial Services Limited తప్ప మరెవరూ పాక్షికంగా లేదా పూర్తిగా రీప్రొడ్యూస్ చేయకూడదు. ఈ డాక్యుమెంట్‌లోని కంటెంట్‌కు సంబంధించిన ఏవైనా సమస్యలను Oxyzo Financial Services Limited దృష్టికి తీసుకురావాలి.*

కంపెనీ ఎంగేజ్ చేసే అన్ని గ్రూప్ సంస్థలు, సర్వీస్ ప్రొవైడర్లు, ప్రాసెసర్లు మరియు భాగస్వాములు ఈ డేటా లోకలైజేషన్ విధానాన్ని పాటించాలి. దీనికి తగ్గట్లుగా ఉంటున్నారని వెరిఫై చేయడం కోసం కాలానుగుణంగా థర్డ్ పార్టీ ఏర్పాట్లను కంపెనీ సమీక్షించి, ఆడిట్ చేస్తుంది.

## 9. పిల్లల గోప్యత

మా వెబ్‌సైట్‌లు మరియు సర్వీస్‌లు పిల్లలకు ఉద్దేశించినవి కావు. మేము, 18 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లల నుండి, మాకు అవగాహన ఉన్నంత వరకు వ్యక్తిగత డేటాను సేకరించము.

మీరు పిల్లలైతే, దయచేసి సర్వీస్‌లు లేదా ఈవెంట్‌ల కోసం రిజిస్టర్ చేసుకోవడానికి ప్రయత్నించవద్దు లేదా మీ గురించి ఏదైనా వ్యక్తిగత డేటాను మాకు పంపవద్దు. మేము పొరపాటున లేదా అనుకోకుండా పిల్లల వ్యక్తిగత డేటాను సేకరించామని మీకు తెలిస్తే, దయచేసి కింద ఉన్న 'మమ్మల్ని సంప్రదించండి' విభాగంలోని సమాచారాన్ని ఉపయోగించి మమ్మల్ని సంప్రదించండి, మా వద్ద ఉన్న వారి వ్యక్తిగత డేటాను తొలగించడానికి మేము చర్యలు తీసుకుంటాము.

## 10. ఈ ప్రైవసీ పాలసీకి మార్పులు

కొత్త టెక్నాలజీలు, పారిశ్రామిక విధానాలు మరియు నియంత్రణ సంస్థ అవసరాలకు అనుగుణంగా ఈ పాలసీని కాలానుగుణంగా మార్చవచ్చని దయచేసి గమనించండి. సవరించిన పాలసీ తదనుగుణంగా ఈ పేజీ: www.oxyzo.inలో పబ్లిష్ అవుతుంది. తాజా అప్‌డేట్‌ల గురించి మీరు ఎప్పటికప్పుడు తప్పకుండా తెలుసుకుంటున్నారని నిర్ధారించుకోవడం కోసం, దయచేసి ఈ ప్రైవసీ పాలసీని క్రమం తప్పకుండా చెక్ చేయండి.

ఈ పాలసీ చివరిసారిగా ______న అప్‌డేట్ అయింది మరియు ఇది ఈ అంశంపై ఉన్న ఏవైనా మరియు అన్ని పాలసీలను భర్తీ చేస్తుంది.

## 11. మమ్మల్ని సంప్రదించండి

ఈ పాలసీ గురించి ఏవైనా ప్రశ్నలు లేదా సందేహాలు ఉంటే, మా ఫిర్యాదుల పరిష్కార అధికారి/డేటా ప్రొటెక్షన్ అధికారిని కింది కాంటాక్ట్ వివరాలను ఉపయోగించి సంప్రదించండి:

**1. ఫిర్యాదుల పరిష్కార అధికారి**
**పేరు:** మిస్టర్ అభిషేక్ గోయల్ (Mr. Abhishek Goyal)
**ఇమెయిల్:** grievanceredressal@oxyzo.in
**ఫోన్:** +91-7353013499
**పనిచేయు వేళలు:** ఉదయం 10:30 నుండి సాయంత్రం 6:00 వరకు, సోమవారం నుండి శుక్రవారం వరకు (ప్రభుత్వ సెలవు దినాలు మినహా)

సెక్యూరిటీ నిమిత్తం, ఐడెంటిటీని వెరిఫై చేసి, 30 రోజుల్లోపు మీ ఫిర్యాదులను మేము పరిష్కరిస్తాము.
ఫిర్యాదుల పరిష్కారంతో మీరు సంతృప్తి చెందకపోతే మీరు డేటా ప్రొటెక్షన్ బోర్డ్ ఆఫ్ ఇండియాను సంప్రదించవచ్చు.

**2. డేటా ప్రొటెక్షన్ ఆఫీసర్**
**పేరు:**
**ఇమెయిల్:**
**ఫోన్:**
**చిరునామా:**

అభ్యర్థన అందిన 30 రోజుల్లోపు, ఆ అభ్యర్థనలపై భారతదేశంలో విధులు నిర్వర్తించే DPO ప్రతిస్పందిస్తుంది.

గమనిక - ఈ డాక్యుమెంట్‌ను Oxyzo Financial Services Limited రూపొందించింది. ఈ డాక్యుమెంట్‌ను దాని ఉద్దేశించిన ప్రయోజనాలకు అధికారం ఉన్న సిబ్బంది మాత్రమే ఉపయోగించాలి. ఈ డాక్యుమెంట్‌లోని ఏ భాగాన్ని అయినా Oxyzo Financial Services Limited తప్ప మరెవరూ పాక్షికంగా లేదా పూర్తిగా రీప్రొడ్యూస్ చేయకూడదు. ఈ డాక్యుమెంట్‌లోని కంటెంట్‌కు సంబంధించిన ఏవైనా సమస్యలను Oxyzo Financial Services Limited దృష్టికి తీసుకురావాలి.